www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -289 శుక్రవారం3 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

మరింత గడువు కావాలి

ఈ కార్ రేసు విచారణలో
ఇడిని కోరిన ఐఎఎస్
అర్వింద్‌కుమార్,
హెచ్ఎండిఎ రిటైర్డ్ చీఫ్
ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి
నేటి విచారణకు రెడ్డి
గైర్హాజరు

2లో.

తెలుగు పండుగకు వేళాయే

- నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రపంచ తెలుగు మహాసభలు
- నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సమాఖ్య

2లో.

స్థానిక సంస్థలపై.. మంత్రి పొన్నం ఫోకస్

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి

2లో.

14నుంచే రైతుభరోసా..!

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
అసలుసిసలు సాగుదారులకే సాయం
కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ

హైదరాబాద్,జనవరి 2 ప్రజావినికిడి:
రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. **మిగతాది 2లో...**

క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు
డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక
అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు

2లో.

అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

న్యూఢిల్లీ,జనవరి 2 ప్రజావినికిడి:
1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా

కాంగ్రెస్ కుట్రలను నిలదీద్దాం

రాష్టంలో కొనసాగుతున్న నిరంకుశపాలనపై పోరాటం కొనసాగిద్దాం
-గత సంవత్సరమంతా ప్రజల పక్షాననిలిచాము
పార్టీ శ్రేణుల పోరాటంవల్లనే పాలకపక్షం అవినీతిని,అరాచకాన్ని అడ్డుకోగలిగాము
కొత్త సంవత్సరం సందర్భంగా పార్టీశ్రేణులకు కెటిఆర్ ప్రత్యేక సందేశం

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాల పైన, నిరంకుశ పాలన పైన, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపైన మన పోరాటం కొనసాగిద్దామని భారత రాష్ట్ర సమితి శ్రేణులకు పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. పోయిన ఏడాది పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు కొత్త సంవత్సరం సందర్భంగా కెటిఆర్ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ప్రాణ సమానులైన%ొా%

మన బిఆర్ఎస్ తోబుట్టువుల్లారా.. అంటూ ప్రారంభించిన కెటిఆర్, గత ఏడాది పాట చేసిన పోరాటాలను నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. గత ఏడాది కాలంగా ఈ కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులందరూ కనబరిచిన పోరాట స్ఫూర్తికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి శిరస్సువంచి సలాం చేస్తున్నా అని పేర్కొన్నారు. గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా..**మిగతాది 2లో...**

సిఎంఆర్ కళాశాల వద్ద కొనసాగిన ఆందోళనలు

హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి:
గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలోని సిఎంఆర్ కళాశాల వసతి గృహం బాత్రూంలో విద్యార్థినులు ఉన్న సమయంలో రహస్యంగా వీడియోలు తీశారన్న ఘటనపై జరుగుతున్న ఆందోళన గురువారం కూడా కొనసాగింది. ఉదయం నుండి సీఎంఆర్ కళాశాల ఆవరణలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాలతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు

వసతి గృహం ముందు ఆందోళన కార్యక్రమాల నిర్వహించారు. విద్యార్థి సంఘాల మహిళా నాయకులు వసతి గృహం గేటు దూకి లోపలికి వెళ్లి గేటు తాళం పగలగొట్టారు. సీఎంఆర్ వసతి గృహ వార్డెన్ ప్రీతి విద్యార్థినులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా మాట్లాడిందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. **మిగతాది 2లో...**

రైతు భరోసాపై షరతులా..?

సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి:
రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు.

క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ/,హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి: క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది.

భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అ÷-లథెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు.

ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ÷-లథెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ)

స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్)

మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్)

రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అ÷-లథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న

వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

మరింత గడువు కావాలి

ఈ కార్ రేసు విచారణలో ఇడిని కోరిన
ఐఎఎస్ అర్వింద్‌కుమార్, హెచ్‌ఎండిఎ
రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి
నేటి విచారణకు రెడ్డి గైర్హాజరు
8నవస్తానని దర్యాప్తు సంస్థకుమెయిల్
9న వస్తానన్న అర్వింద్‌కుమార్
అంగీకరించిన ఇడి
ఈలోగా కెటిఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు
వస్తుందన్నఆశతోనే గడువు కోరినట్లు
సమాచారం

హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి: ఫార్ములా ఈ రేస్ కేసులో ఈడి విచారణకు హెచ్‌ఎండిఎ రిటైర్డు చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి గురువారం గైర్హాజర్ అయ్యారు. తనకు మరికొంత సమయం కావాలని ఈ నెల 8వ తేదీన విచారణకు వస్తానని ఆయన ఈడికి మెయిల్ ద్వారా తెలియజేశారు. అలాగే శు క్రవారం ఈడి విచారణకు హాజరు కావాల్సిన ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ కూడా తాను ఈ నెల 9న హాజరుకానున్నట్టు ఈడి అధికారులకు మెయిల్ పంపించారు. వీరి విజప్తికి ఈడి కూడా సానుకూలంగా స్పందించింది. ఇదే కేసులో ఈడి నుంచి సమన్లు అందుకున్న ఎ1 నిందితుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ ఈ నెల 7న విచారణకు హాజరు కావాల్సి ఉండగా ఆయన హాజరు కూడా అనుమానమేనని అంటున్నారు. ఇదే కేసు లో తనపై ఎసిబి నమోదు చేసిన కేసు అక్రమమని కెటిఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయడంతో తీ ర్పును హైకోర్టు రిజర్వు చేసిన విషయం తెలిసిం దే. ఈ తీర్పు తమకు అనుకూలంగా వస్తుందన్న నమ్మకంతోనే గురు, శుక్రవారాలలో ఈడి విచారణకు బిఎల్ఎన్ రెడ్డి , అర్వింద్‌కుమార్ గైరాహజర్ అయి ఉంటారనే ప్రచారం జరుగుతోంది.

ఈ కార్ రేసు ఉదంతంలో తనపై ఎసిబి నమోదు చేయడం, దాని ఆధారంగా ఈడి కూడా కేసు నమోదు చేయడాన్ని కెటిఆర్ హైకోర్టులో సవాల్ చేయగా, ఆయన తరపున హైకోర్టులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో అసలు అవినీతే జరగలేదన్నది కెటిఆర్ వాదన. ఈ రేస్ పై 14 నెలలు తర్వాత కేసు పెట్టారని, ఇది పూర్తిగా రాజకీయ కక్షగా ఆయన తరపు న్యాయవాది హైకోర్టులో వాదించగా, ప్రభుత్వం తరఫున ఎజి సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు దశలో ఉందని, ఈ సమయంలో అడ్డుకోవడం సరికాదని ఎజి హైకోర్టును కోరిన విషయం తెలిసిందే. ఇరు పక్షాల వాదనల తర్వాత క్వాష్ పిటిషన్ పై హైకోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టడంతో పాటు తీర్పు వెల్లడించే వరకు కెటిఆర్‌ను అరెస్టు చేయొద్దని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు లో తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న అంచనాతోనే ఈ కేసులో ఎ3 బిఎల్ఎన్ రెడ్డి, ఎ2 అర్వింద్‌కుమార్ ఈడి విచారణకు హాజరు కాకుండా గడువు కోరినట్టు అధికార వర్గాల సమాచారం. ఈ-కార్ రేసు పై ఎసిబి పెట్టిన కేసును హైకోర్టు కొట్టివేస్తే, అప్పుడు ఈడి పెట్టిన కేసు కూడా ఉండదని బిఎల్ఎన్ రెడ్డి, అర్వింద్‌కుమార్ ధీమాగా ఉన్నట్టు తెలిసింది.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కు ఈడి నోటీసు

ఈ కార్ -రేస్ నిర్వహణకు ఫార్ములా ఈ ఆపరేషన్స్ అనే సంస్థకు నేరుగా రూ. 45.71 కోట్లను యుకె కరెన్సీని పౌండ్ల రూపంలో బదిలీ చేసిన వ్యవహారం పై ఇడి ఆరా తీస్తోంది. ఈ కారు రేస్ నిర్వహణ లో ఆర్థిక లావాదేవీలలో ఫెమా నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు తాజాగా ఈడి తన దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ మేరకు నిధులను బదిలీ చేసిన హైదరాబాద్ హిమాయత్ నగర్ ఇండియన్ ఓవర్సీన్ బ్యాంక్‌కు కూడా ఈడి నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. ఎవరి ఆదేశాలతో విదేశీ సంస్థకు నిధులు చెల్లించారనే కోణంలో ఈడి ఆరా తీస్తోన్నట్టు సమాచారం.

స్థానిక సంస్థలపై..మంత్రి పొన్నం ఫోకస్

హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి: స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. అందులో భాగంగానే గత రెండురోజులుగా హు స్నాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లోని పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ దిశానిర్దేశిస్తున్నారు. గురువారం సైతం హుస్నాబాద్ నియోజకవర్గంలోనిచిగురుమామిడి, సైదాపూర్, తదితర మండలాల్లో కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగు తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్రాంతికిరైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామనిపేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు ద గ్గర పడుతున్న తరుణంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోకస్ పెట్టారు. గత రెండు రోజులుగా పలు మండలాలలో ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ దిశా నిర్ధేశనం చేస్తున్నారు. గ్రా మాల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకరావాలని సూచిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ప్రజల వద్దకు వెళ్లి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇ చ్చిన హామీలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికే 200 యూనిట్ల ఉచి త విద్యుత్, 500లకే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం అమలు చేయడంతో 90శాతం ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్‌కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని పేర్కొంటున్నారు. ఏడాది కాలంలోనే హుస్నాబాద్ నియోజకవర్గం గౌరవం పెరిగిందన్నారు. ఇప్పటికే 55వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. సన్న వడ్లకు 500బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.

అదే విధంగా రైతులకు ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేసిందని, గురుకుల పాఠశాలలకు డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు గ్రామాల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీరు అందించడమే ప్రధాన లక్షమన్నారు. సంక్రాంతికి రైతుభరోసా అందిస్తామని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతుభరోసాపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే 30వేల కోట్ల వ్యవసాయం రైతు సంక్షేమం కోసం కేటాయించామన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యకర్తలకు, ముఖ్య నేతలకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. గెలుపే లక్షంగా ప్రతి కార్యకర్త సైనికుడిల్లా పని చేయాలని సూచించారు. ఎన్నో ఏళు ్లగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి సూచిస్తూ పార్టీ శ్రేణులతో సమావేశాలను నిర్వహిస్తున్నారన్నారు.

14నుంచే రైతుభరోసా

(మొదటి పేజి తరువాయి)

జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

తెలుగు పండుగకు వేళాయే

హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి: ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలకు హైదరాబాద్ ముస్తాబైంది. జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు హెచ్ఐసిసి నోవాటెల్‌లో ఈ మహాసభలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిని సంఘటిత పరచి, తెలుగు భాష, సాహి త్యం, సంస్కృతి, కళలు, సాంప్రదాయ విలువలను, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపోషిస్తూ నేటితరం, భావితరాల కు అందించే లక్షంతో ఈ సభలను నిర్వహిస్తున్నారు. ప్ర పంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహాసభలకు ఏర్పాట్లను పూర్తి చేశారు. వివిధ రంగాల కు చెందిన ఎంతోమంది తెలుగు ప్రముఖులు ఈ మహాసభలకు హాజరవుతున్నారు. రాజకీయ నాయ కులు, సినీకళాకారులు, సాహితీ వేత్తలు, వ్యాపార ప్రముఖులు, ఇతర రంగాల కు చెందినవారు కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. జనవరి 3వ తేదీన జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఎపి ముఖ్యమంత్రి చంద్రబా బు హాజరు కానున్నారు. జనవరి 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని ప్రపంచ తె లుగు సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తె లిపారు. ప్రముఖ తెలుగు పారిశ్రామి కవేత్తల ను, ఇతర రంగాలకు చెందిన కొందరు తెలు గు ప్రముఖులను కూడా ఆహ్వానించి సత్కరించనున్నారు.

ఈ ద్వైవార్షిక అంతర్జాతీయ మ హాసభల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబం ధ సంస్థల ప్రతినిధుల సమావేశం, వాణిజ్య, పారిశ్రామిక వేత్తల సదస్సులు కూడా ఏర్పా టు చేశారు. సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగాజానపద కళారూపాల ప్రదర్శన, కూచిపూడి నృత్య రూపకాలు, సాహితీ రూపకములు, భాషా, సంస్కృతులపై ప్రముఖుల ప్రసంగాలు, సినీ కళాకారుల ప్రదర్శనలు, సినీసంగీత విభావరి, తెలుగువారి చేనేత వస్త్ర అందాల ప్రదర్శన లతో పాటు మరికొన్ని ఆసక్తికర కార్యక్రమాలు ఉంటా యని నిర్వాహకులు వెల్లడించారు. యునికార్న్ కంపెనీలు స్టార్టప్ కంపెనీలు కూడా ఇందులో పాల్గొంటున్నాయి. విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల నాయకులు కూడా ఈ మహాసభల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య వైస్ ప్రెసిడెంట్ కవిత దత్ మాట్లాడుతూ ఈ మూడు రోజులపాటు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 10 మందికి బిజినెస్ యాచీవర్ అవార్డులు ఇస్తున్నామని, అదే విధంగా తమ తమ కంపెనీల ద్వారా సేవ %-% దాతృత్వ కార్యక్రమాలు చేస్తున్న వారికి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ) అవార్డ్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో 3 రోజులపాటు జరిగే కార్య క్రమాల వివరాలను కూడా ఆమె తెలియజేశారుతెలియజేశారు.

కాంగ్రెస్ కుట్రలను నిలదీద్దాం

పార్టీశ్రేణులకు కెటిఆర్ ప్రత్యేక సందేశం

(మొదటి పేజి తరువాయి)

క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు కనబరిచిన కదనోత్సాహం.. రాష్ట్ర స్థాయి లో పని చేసే నాయకత్వంలో కూడా మాటలకందని స్థా యిలో కొండంత స్ఫూర్తి నింపిందన్నారు.తెలంగాణ గ్రామ గ్రామాన ఉన్న.. గులాబీ సైనికులు రాష్ట్ర ప్రజలపక్షాన.. విరామం ఎరుగని పోరాటం చేస్తున్నారనీ, అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన ఈ తుగ్లక్ పా లన వల్ల కష్టకాలంలో ఉన్న అన్ని వర్గాల పక్షాన అలుపులేని పోరాటం చేశారని అభినందించారు. ఏడాది కాలం లో పార్టీ శ్రేణులు రైతుల పక్షాన పోరాడారని, నేతన్నల గొంతుకై నిలిచారని పేర్కొన్నారు. మహిళా సమస్యలపై గర్జించారు, బడుగు బలహీనవర్గాల ప్రజల గళమయ్యా రు, ఎస్సి, ఎస్‌టి, మైనారిటీల పక్షాన సమరభేరి మోగించారు.. నిరుద్యోగుల హక్కుల కోసం కాంగ్రెస్ సర్కారు ను నిలదీశారు.. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల గారడీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టారని పేర్కొన్నారు.

మూసీలో మూటలవేట నుంచి లగచర్ల లడాయి వర కూ.. అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన మీరు కొట్లాడారనీ, తెలంగాణ ప్రజల గుండెచప్పుడును అడుగడుగునా మీరు ప్రతిధ్వనింపజేశారని బిఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశిస్తూ కెటిఆర్ వ్యాఖ్యానించారు. తెలంగా ణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు పార్టీ చేసిన పోరాటాలు.. చరిత్రపై చెరగని సంతకాలుగా నిలుస్తాయని పే ర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యల ను, అత్యంత సమర్థంగా తిప్పికొట్టిన సందర్భాలు.. ఈ పోరాటపథంలో నిలిచి ఉండే మైలురాళ్లు మారాయి అని తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దా కా..అసమర్థ, అనాలోచిత కాంగ్రెస్ విధానాలపై..బిఆర్ఎస్ శ్రేణులు మోగించిన జంగ్ సైరన్ ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టించిందని అన్నారు. భారత రాష్ట్ర స మితి చేసిన అలుపెరగని పోరాటాల వల్లే..అదానీ ఆశజూపిన రూ.100 కోట్లనుప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందని కెటిఆర్ గుర్తు చేశారు.

సిఎంఆర్ కళాశాల వద్ద కొనసాగిన ఆందోళనలు

(మొదటి పేజి తరువాయి)

ఎవరో వీడియోలు తీశారని వార్డెన్ ప్రీతి దృష్టికి తీసుకెళ్లగా ఆమె విద్యార్థినులను తులనాడుతూ చులకనగా మాట్లాడడం బాధాకరమని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ఝాన్సీ, రాథోడ్ సంతోష్‌లు మాట్లాడుతూ సీఎంఆర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సీఎంఆర్ కళాశాల వసతి గృహాల్లో విద్యార్థినులకు రక్షణ కరువైందని ప్రభుత్వం వెంటనే సీఎంఆర్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని వారికి డిమాండ్ చేశారు.సీఎంఆర్ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన మహిళా కమిషన్ రాష్ట్ర కార్యదర్శి పద్మజ రమణసిఎంఅర్ ఐటి బాలికల వసతి గృహమును మహిళా కమిషన్ రాష్ట్ర కార్యదర్శి పద్మజా రమణ పరిశీలించిన అనంతరం వసతి గృహంలో ఉండే విద్యార్థినుల స్టేట్ మెంట్ రికార్డు చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించదంతోనే హాస్టల్ లో భద్రత లేకుండా పోయిందని, హాస్టల్ లో బాత్ రూమ్ కు వెళ్ళిన విద్యార్థినిని గుర్తుతెలియని వ్యక్తి వీడియో తీశారని, కండ్లకోయ్య సిఎంఅర్ ఐటి కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనను రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించిందని పద్మజ తెలిపారు. కళాశాల యాజమాన్యంకు నోటీసులు ఇచ్చామని, విద్యార్థులతో మాట్లాడటం జరిగిందని, మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు నివేదిక ఇచ్చి వారి ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషన్ కార్యదర్శి పద్మజ తెలిపారు. ఈ విషయంపై స్పందించడానికి కళాశాల యాజమాన్యం నిరాకరించింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

శుక్రవారం3 జనవరి 2025

సెల్ టవర్ తొలగించాలని

అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు డిమాండ్..

సెల్ టవర్ తో అంగన్వాడి చిన్నారులకు పెను ప్రమాదం..

అహ్మద్ నగర్ లో ఉన్న ఎయిర్టెల్ సెల్ టవర్ ను తొలగించాలి..

తక్షణమే అధికారులు స్పందించి సెల్ టవర్ లేకుండా చూడాలి..

అంగన్వాడి విద్యార్థులు స్థానిక కాలనీ ప్రజల విజ్ఞప్తి..



ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 02,రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రం అహ్మద్ నగర్ లో ఎయిర్టెల్ సెల్ టవర్ తో కాలనీ ప్రజలకు ముఖ్యంగా పక్కనే ఉన్న అంగన్వాడి చిన్నపిల్లలకు సెల్ టవర్తో పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని వెంటనే సెల్ టవర్ తొలగించాలని కాలనీ ప్రజలు అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సెల్ టవర్ కారణంగా చిన్నపిల్లలకు చర్మ వ్యాధులు ఇతర రోగాలు వస్తున్నాయని కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చిన్నారుల ఇబ్బందులను ప్రజల ఇబ్బందులను గుర్తించి సెల్ టవర్ ను ఇక్కడి నుండి తొలగించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పలుమార్లు అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎయిర్టెల్ కంపెనీ సెల్ టవర్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల కోరుతున్నారు.

ఉన్నత అధికారులారా..
జర మేలుకోండి..!

भारतीय गैर न्यायिक
बीस रुपये
Rs.20
रु.20
TWENTY RUPEES
INDIA
INDIA NON JUDICIAL
भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
रु. 100
ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL

స్టాంప్ పేపర్ల డిమాండ్ కు ఎక్కువ ధరకు అమ్ముతున్న స్టాంప్ వెండర్లు..!

కొమ్ము కాస్తున్న సంబధిత సబ్ రిజిస్టర్లు..

ప్రజావినికిడి,(షాద్ నగర్): తెలంగాణలో ముందే రియల్ ఎస్టేట్ లేక ఇబ్బందులకు గురవుతుంటే..అమ్మకాలు,కొనుగోళ్ళు, స్కాలర్షిప్పుల కోసం మరియు విద్యార్థిని విద్యార్థుల అఫిడవిట్ల కోసం రిజిష్టర్ ఆఫీసుల వద్ద స్టాంప్ వెండర్ల దగరికి వెళ్తే 100 రూపాయల విలువైన స్టాంప్ ను 150,50 రూపాయల స్టాంప్ ను70 వరకు విక్రయిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.షాద్ నగర్,ఫరూఖ్ నగర్ సబ్ రిజిష్టర్ల దృష్టికి తీసుకో వెళ్లినా వాళ్లూ పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఎక్కువ మాట్లాడితే స్టాక్ లేదు.. అంటున్నారు.ఇలా బ్యాంక్ ఫ్రాంక్లిన్ మిషన్లు కూడాఆఫీసులో పనిచేయడం లేదు. బయట ఎంత అడిగితే అంత ఇవ్వాల్సి వస్తుంది అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు కండ్లు తెరచి కొద్దిగా పట్టించుకోండి అంటూ బాధితులు మొరపెట్టుకుంటున్నారు.ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వారి లైసన్స్ లు కూడా రద్దు చేయాలనీ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రధానోపాధ్యాయుడి పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి..

ఉపాధ్యాయుల రక్షణకై ప్రత్యేక చట్టం తీసుకురావాలి..

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో టీఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి నిరసన..

Hospital
BULL
3 SHIRTS - @ 1999
JEANS - @ 23
EYE HOSPITAL
VASA
GRO

ప్రజావినికిడి,(షాద్ నగర్): రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాములు పై అయ్యప్ప దుండగులు దాడికి పాల్పడ్డారని వారిపై వెంటనే చర్యలు తీసుకోని దాడి చేసిన అయ్యప్ప ముకలపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని తక్షణమే ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ప్లక్ కార్డులతో నిరసన చేపట్టారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయుడుతోనే విద్యార్థి కాళ్లు మొక్కించడం అసభ్య పదజాలంతో దూషించడం విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామనీ ప్రధానోపాధ్యాయుడు రాములు పై దాడికి పాల్పడ్డ అయ్యప్ప మూకాలను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు వెంకటయ్య నర్సింలు ఫరూక్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి బి. సత్యం యుటిఎఫ్ నాయకులు నర్సింలు కృష్ణ నర్సింలు లక్ష్మీదేవమ్మ సమత జ్యోతిర్మయి అరుణ శేఖర్ గౌడ్ సురేందర్ శివరాములు రవికుమార్ రాములు మహేష్ డిటిఎఫ్ నాయకులు చంద్రశేఖర్ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,జనవరి2ప్రజావినికిడి: తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷-లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

గణిత శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు

పీహెచ్ డి పట్టా..

కొత్తపేట నివాసి జానారెడ్డి కి డాక్టరేట్..

పీహెచ్ డి పట్టా పొందిన సుంకి రెడ్డి జానారెడ్డి..

ప్రజావినికిడి,(క్రొత్తపేట): గణిత శాస్త్రంలో "నాన్-న్యూటోనియన్ ఫ్లూయిడ్ ఫ్లో ప్రాబ్లమ్స్ ఓవర్ ఎ స్ట్రెచింగ్ షీట్ ఇన్ ప్రజెన్స్ ఆఫ్ మాగ్నటీక్ ఫీల్డ్" అను అంశంలో చేసిన పరిశోధనకు గాను కొత్తపేటకు చెందిన సుంకిరెడ్డి మాధవరెడ్డి, వెంకటమ్మ ల కుమారుడు జానారెడ్డికి తమిళనాడులోని అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది.అన్నామలై యూనివర్సిటీ గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ పి.వలసమీ, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో చేసిన పరిశోధనలను గుర్తించి అన్నామలై యూనివర్సిటీ జానారెడ్డికి ఈ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది.సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన జానారెడ్డి డాక్టరేట్ పట్టా పొందడం పై కుటుంబ సభ్యులు, పట్టనవాసులు, స్నేహితులు,సహా అధ్యాపకులు అభినందనలు తెలిపారు.జానారెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ లోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన శంషాబాద్ మండల గౌడ సోదరులు..

చిన్నగోల్కొండ సహకర బ్యాంకు బొమ్మ దావణకార్ గౌడ్..

నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌనీ శ్రీకాంత్ గౌడ్..

ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 02,రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామల గౌడ సోదరులు మరియు గీత కార్మికులు గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మైలార్ దేవ్ పల్లి లోని వారి నివాసంలొ మర్యాదపూర్వకంగా కలిసి మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో గీత కార్మికులు అలాగే గౌడ సోదరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ప్రకాష్ గౌడ్.ఈ విషయమై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులకు వారికి ఫోన్ చేసి గీత కార్మికులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నగోల్కొండ సహకర బ్యాంకు బొమ్మ దావణకార్ గౌడ్ మరియు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కమ్మదనం నందం గౌడ్, మోతియా నాయక్,కే. నాగేశ్వర్ గౌడ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.?

మజీద్ పూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి ఇరుముడి పడిపూజ మహొత్సవానికి అన్నదాన ప్రభువుగా కాంటేకర్ రమేష్ జి

మజీద్ పూర్ గ్రామ ప్రజలపై అయ్యప్పస్వామి ఆశీస్సులు ఉండాలి..

ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్టు): మండలం..మజీద్ పూర్ గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పడిపూజ మహొత్సవం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి మహా పడిపూజ మహొత్సవానికి అన్నదాన ప్రభువుగా కా%శీ%టేకర్ బాలబాయి రమేష్ జి అన్నదానం నిర్వహించారు. కాంటేకర్ రమేష్ జి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా కుటుంబం పై ఉండాలని మజీద్పూర్ గ్రామ ప్రజలపై ఆ స్వామి ఆశీస్సులు ఉండాలని తెలిపారు ఈ ఇరుముడి స్వాములకుఅన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని.ఆ స్వామి ఆశీస్సులతో నన్ను చల్లగా దీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్పూర్ మాజీ ఎంపీటీసీ గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

నాగోల్ డివిజన్ పరిధిలో 30 లక్షల వ్యయంతో ఆర్ సి సి, డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన

కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..

ప్రజావినికిడి,(నాగోల్):
గురువారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ ఇంద్రప్రస్థ కాలనీ రోడ్ నెంబర్ -7 నుండి బృందావన్ కాలనీ వరకు 30 లక్షల వ్యయంతో వేయబోయే ఆర్ సి సి పైప్ లైన్ 900 ఎం ఎం %ఎఋ% స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగాకార్పొరేటర్ మాట్లాడుతూ,
స్టోమ్ వాటర్ డ్రైన్ లైన్లు లెవెల్స్ అన్ని చూసుకుని వేయాలని,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,వర్షాకాలం రాకముందే తొందరగా పనులు పూర్తి చేయాలి అని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రప్రస్థ కాలనీ ప్రెసిడెంట్ గాయత్రి,జనరల్ సెక్రటరీ కాలం శెట్టి హరిబాబు,కాలంశెట్టి లయ,బృందావన్ కాలనీ ప్రెసిడెంట్ సాయిబాబా,గోపాల్, నారాయణ రెడ్డి,రాజేశ్వరి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొలన్ హన్మంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నూతన సంవత్సరం సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,యువజన నాయకులు,మహిళ నాయకురాళ్లు,ఐఎన్ టియుసి నాయకులు, మైనారిటీ నాయకులు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి ఉత్తమ్ తో కె ఎల్ ఆర్ భేటీ..

నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్న కాంగ్రెస్ నేతలు..

మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు..

ప్రజావినికిడి,(మహేశ్వరం):
మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇవాళ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ ను ఆయన ఛాంబర్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు కాంగ్రెస్ నేతలు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ,ఫోర్త్ సిటీతో మహా నగరంగా మారనున్న నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని గుర్తుచేశారు.లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఉచిత బియ్యం, నిత్యావసరాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కిచ్చెన్నగారు కోరారు.మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన పలు సంక్షేమ పథకాల సూచనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసి పేదలకు సన్నబియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు,ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ప్రతి నూతన సంవత్సరంలో కొత్త కోరికలు కొత్త ఆశలతో కొత్త ఆశయాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటారు.అలాగే ఈ నూతన సంవత్సరం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరఫున, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలందరి తరఫున మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావును, తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను కలిసి నూతన సంవత్సర సందర్భంగా పుష్పగుచ్చాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు,ఎమ్మెల్సీ కవితలు ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డికి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రజలందరికీ కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి,ఈ నూతన సంవత్సరంలో అందరి ఆశయాలు, ఆకాంక్షలునెరవేరాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని గురువారం నూతన సంవత్సరంను పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డాక్టర్ ఆవిజ జేమ్స్,బి.రంగయ్య,అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కొత్త సంవత్సర కానుకగా కొత్త మెట్రో కారిడార్ల నిర్మించడం మన అదృష్టం..

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సృజనాత్మక నిర్ణయానికి కృతజ్ఞతలు

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
గ్రేటర్ హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తూ రెండు కీలక మెట్రో కారిడార్లు నిర్మించడం పట్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి చాలా తోడ్పడుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మెట్రో రైల్ ఫేస్-2 బీ లో భాగంగా ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్ బండ్,బోయిన్ పల్లి,సుచిత్ర సర్కిల్,కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయా,ఓఆర్ఆర్ మీదిగా 23 కిలోమీటర్ల వరకు అదే విధంగా జెబియస్ నుండి షామీర్పేట్ వరకు 22 కిలోమీటర్ల వరకు నిర్మాణం పొడగించే ప్రతిపాధనపై సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మెరుగైన కనెక్టివిటీని కోరుకునే నివాసితులకు ఈ పొడిగింపు కల సాకారమైందన్నారు. గత ప్రభుత్వంతో ఈ అంశాన్ని ఎన్నిసార్లు లేవనెత్తినా పట్టించుకోలేదన్నారు.ఈ ప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరిస్తున్నందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు

హైదరాబాద్, జనవరి 2 ప్రజావినికిడి:
చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి

: వినోద్‌కుమార్

హైదరాబాద్,జనవరి 2 ప్రజావినికిడి:
తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం

న్యూఢిల్లీ,:అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజీవ్రాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజీవ్రాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజీవ్రాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజీవ్రాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజీవ్రాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్దాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజీవ్రాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజీవ్రాల్‌కు మరో లేఖ రాశారు.

ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు

అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం

లక్నో,,

ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది. ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్ర్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు. ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడాలను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బల్లెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు. కుంభమేళాలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే కుంభమేళా లాంటి ప్రత్యేక సమాయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువమంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.

చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

11మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం

ఢాకా,:

దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు.

బంగ్లాదేశ్ లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయజెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయనపైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో

నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిల్‌ను తిరస్కరించారు. దీంతో చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్ 11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరఫున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది.

అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !

shutterstock.com · 2405082879

వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేందప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి.భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

మార్కో.. తెలుగులో ఊహించని ఓపెనింగ్స్


HIGHEST GROSSING
MALAYALAM MOVIE EVER
IN TELUGU STATES
ON DAY 1
1.75
CR+ GROSS
UMF
TELUGU STATES RELEASE BY
NVR CINEMA
మార్కో
MARCO
BOOK YOUR
WRITTEN AND DIRECTED BY HANEEF ADENI
PRODUCED BY SHAREEF MUHAMMED

ఉన్ని ముకుందన్ హీరో మలయాళంలో ప్రేక్షకుల ముందుకొచ్చిన మోస్ట్ వైలెంట్ మూవీ 'మార్కో' సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. మలయాళంలో భారీ కలెక్షన్స్ దిశగా దూసుకుపోతోంది. ఇక హిందీలో కూడా ఈ సినిమా కలెక్షన్స్ రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. తాజాగా తెలుగులో కూడా ఈ చిత్రం రిలీజ్ అయ్యింది. హిందీలో వచ్చిన ''యానిమల్', 'కిల్' తర్వాత అంతకు మించి హైవోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ తో 'మార్కో' ప్రేక్షకుల ముందుకొచ్చింది. మలయాళంలో సినిమాకి హిట్ టాక్ రావడంతో తెలుగులో కూడా సినిమాపై హైప్ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలో సినిమాకి మొదటి రోజు ఏకంగా 1.75 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు మేకర్స్ ప్రకటించారు. తెలుగులో హైయెస్ట్ ఓపెనింగ్ కలెక్షన్స్ అందుకున్న మొట్టమొదటి మలయాళీ మూవీగా 'మార్కో' రికార్డ్ సృష్టించింది. తెలుగులో 'పుష్ప 2' హవా ఆల్ మోస్ట్ క్లోజ్ అయిపోయింది. ప్రస్తుతం థియేటర్స్ లో చెప్పుకోదగ్గ సినిమాలేవీ లేవు. దీంతో 'మార్కో' సినిమాకి ఆదరణ పెరగడం గ్యారెంటీ అనే టాక్ వినిపిస్తోంది. కచ్చితంగా తెలుగులో ఈ చిత్రం భారీ కలెక్షన్స్ అందుకోవడం గ్యారెంటీ అనుకుంటున్నారు. జనవరి 10న 'గేమ్ చేంజర్' మూవీ రిలీజ్ కాబోతోంది. అంటే మరో 8 రోజుల పాటు థియేటర్స్ లో ఈ సినిమాకి సాలిడ్ రెస్పాన్స్ రావొచ్చని అనుకుంటున్నారు. ముఖ్యంగా హైవోల్టేజ్ యాక్షన్ చిత్రాలు ఇష్టపడేవారికి 'మార్కో' బాగా నచ్చుతుందనే మాట వినిపిస్తోంది. సినిమాకి మొదటి రోజు తెలుగు రాష్ట్రాలలో 858 షోలు పడ్డాయి. 28.84% థియేటర్స్ ఆక్యుపెన్సీ నమోదు అయ్యింది. మౌత్ టాక్ పబ్లిక్ లోకి బలంగా వెళ్లడంతో థియేటర్స్ ఆక్యుపెన్సీ పెరుగుతుందని ట్రేడ్ పండితులు అంటున్నారు. 'పుష్ప 2' తర్వాత ఇప్పుడు దేశవ్యాప్తంగా 'మార్కో' పేరు వినిపిస్తోంది. మరి ఈ సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఉన్ని ముకుందన్ తెలుగులో 'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'యశోదా' సినిమాలో నటించాడు. ఈ సినిమాలు అతనికి తెలుగునాట మంచి ఇమేజ్ తీసుకొచ్చాయి. అలాగే 'మాలికాపురం' అనే డబ్బింగ్ సినిమాతో ఉన్ని ముకుందన్ సక్సెస్ అందుకున్నాడు. హనీఫ్ అదేని దర్శకత్వంలో 'మార్కో' మూవీ తెరకెక్కింది. ఈ సినిమాతో దేశ వ్యాప్తంగా ఉన్ని ముకుందన్ పేరు వినిపిస్తోంది. దుల్కర్ సల్మాన్ తర్వాత దేశ వ్యాప్తంగా పాపులారిటీ సొంతం చేసుకునే మల్లు స్టార్ గా ఉన్ని ముకుందన్ మారడం గ్యారెంటీ అని అనుకుంటున్నారు.

నేషనల్ క్రష్ మాజీని గుర్తు చేసుకుంటుందా!

సెల్రబిటీలంతా గ్రాండ్ గా న్యూ ఇయర్ కి వెల్కమ్ చెప్పేసారు. కొత్త ఏడాదిలో జీవితం మరింత సంతోషంగా సాగి పోవాలని కోరుకుంటున్నారు. గత జ్ఞాపకాలను పదిలం చేసుకుని కొత్త ఏడాది అందించే జ్ఞాపకాల కోసం ఎదురు చూస్తున్నారంతా. మరి అలాంటి మధుర జ్ఞాపకంగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ఏదైనా ఉందా? అంటే ఉందం టోంది. డిసెంబర్ 30వ తేదీని జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను అంటోంది. ఆరోజు అమ్మడు నటించిన తొలి సినిమా రిలీజ్ అయిన దే కావడంతో జీవితాంతం అదో మధుర జ్ఞాపకంగా పేర్కొంది. అదే సినిమా ఆమె జీవితాన్ని కూడా మార్చేసింది. నేడు నేషనల్ క్రష్ గా నీరాజనాలు అందుకుంటుంది అంటే? ఆ సినిమా విజయంతోనే సాధ్యమైందీ జీవితం. అమ్మడి తొలి సినిమా కన్నడలో నటించిన 'కిరిక్ పార్టీ'. అందులో హీరోగా నటించింది రక్షిత్ శెట్టి. ఆమెని హీరోయిన్ చేసిందే రక్షిత్ శెట్టి. శాండిల్ వుడ్ లో ఆ సినిమా మంచి విజయం సాధించింది. %ూశ్రీంశీ =ఝు౧% – సంక్రాంతికి వస్తున్నాం%ొా% ట్రెండింగ్ తో కిక్కిచ్చేలా..కిరిక్ పార్టీసమయంలోనే రక్షిత్ శెట్టితోనే అమ్మడు ప్రేమలోనూ పడింది. ఇద్దరు చాలా కాలం ప్రేమించుకున్నారు. నిశ్చితార్ధం కూడా జరిగింది. కానీ టాలీవుడ్ బెద్యూ ఛలోతర్వాత సీన్ మారిపోయింది. నటిగా తెలుగులో బిజీ అవ్వడం...కొన్నాళ్లకు రక్షిత్ తో ప్రేమాయణం వికటించడం..అటుపై నిశ్చితార్ధం క్యాన్సిల్ అవ్వడం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్మిక చాలా విమర్శలు ఎదుర్కుంది. కెరీర్ కోసమే రక్షిత్ కి దూరమైంది? అన్న విమర్శ ప్రధానంగా హైలైట్ అయింది. చివరికి రక్షిత్ అభ్యర్ధన మేరకు విమర్శలకు ఫుల్ స్టాప్ పడింది. ఇదంతా రష్మిక వ్యక్తిగత జీవితంలో ఓ భాగం. ప్రస్తుతం రష్మిక కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. పుష్పతో పాన్ ఇండియాలో ఎంతో ఫేమస్ అయింది. బాలీవుడ్ లోనూ సినిమాలు చేస్తోంది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది.

'గేమ్ ఛేంజర్' ట్రైలర్ విడుదల..

అందరూ ఊహించినట్లుగానే అదరగొట్టిన చెర్రీ!


SRI VENKATESWARA CREATIONS
TRAILER
GLOBAL STAR RAM CHARAN
SHANKAR'S
GAME CHANGER
PRODUCED BY RAJU - SHIRISH
A THAMAN S MUSICAL
IN CINEMAS 10TH JAN

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దక్షిణాది స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'. సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి విడుదల చేశారు. అందరూ ఊహించినట్లుగా ట్రైలర్ అదిరిపోయింది. తండ్రీకొడుకులుగా రామ్ నందన్, అప్పన్న పాత్రల్లో రామ్ చరణ్ అదరగొట్టారు. డైలాగ్స్ థియేటర్లను మోతెక్కించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక సీన్లకు తగ్గట్టుగా తమన్ బీజీఎం వెరె లెవెల్ అని చెప్పాలి. మొత్తానికి ఈ సంక్రాంతికి ఫుల్ మీల్స్ లాంటి సినిమాను ప్రేక్షకులకు శంకర్ అందించబోతున్నారని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. చరణ్‌కు జోడిగా బాలీవుడ్ నటి కియారా అద్వానీ నటించిన ఈ సినిమాను శ్రీవెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మించారు. తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ మూవీకి కథను అందించగా.. సముద్రఖని, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర, అంజలి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు.

పవన్ కల్యాణ్ ఆర్థిక సాయం.. ఫిష్ వెంకట్ భావోద్వేగం..

టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఈ విషయాన్ని ఆయన తాజాగా ఓ వీడియో ద్వారా వెల్లడించారు.

అనారోగ్యం కారణంగా సినిమాలకు దూరం కావడంతో వెంకట్ ఆర్థికంగాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో చాలా మంది ప్రముఖ నటులు తెలుసు కనుక ఈ కష్టసమయంలో ఎవరినైనా సాయం కోరాలని కుటుంబ సభ్యులు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. దాంతో సాయం విషయమై తన భార్య సువర్ణ ఒత్తిడి మేరకు పవన్‌ను కలిసినట్లు వెంకట్ చెప్పారు. పవన్‌ను కలిసి, తన అనారోగ్య సమస్యను వివరించడంతో వెంటనే అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అలాగే తన ఆర్థిక ఇబ్బందులను గమనించి తన బ్యాంకు ఖాతాలో వెంటనే రూ. 2 లక్షలు జమ చేయించారని వెంకట్ పేర్కొన్నారు.

తనను ఈ కష్టకాలంలో ఆదుకున్న పవన్ కల్యాణ్, ఆయన కుటుంబం ఎప్పుడూ ఆనందంగా ఉండాలని దేవుడ్ని కోరుకుంటున్నానని ఫిష్ వెంకట్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ వీడియోను పవన్ అభిమానులు షేర్ చేయగా వైరల్ అవుతోంది.

సుకుమార్ డాటర్ సినిమా రిలీజ్ ఫిక్సైంది

స్టార్ డైరెక్టర్ సుకుమార్– తబితా దంపతుల కుమార్తె నటించిన సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో 'గాంధీతాత చెట్టు' చిత్రాన్ని పద్మావతి మల్లాది తెరకెక్కించిన సంగతి తెలిసిందే. పర్యావరణ పరిరక్షణ ఇతివృత్తంతో సందే శాత్మకంగా తెరకెక్కించిన చిత్రమిది. దీంతో అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందుకుంది. ఉత్తమ బాలనటిగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ , ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌లో, సుకృతి బెస్ట్ డెబ్యూటెంట్ చైల్డ్ ఆర్టిస్ట్ విభాగంలో అవార్డులను గెలుచుకుంది. అలాగే 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రం అవార్డు, న్యూఢిల్లీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరీ ఉత్తమ చిత్రం , ఉత్తమ ప్రాంతీయ చిత్రం, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరీ ఉత్తమ చిత్రం , 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కూడా అవార్డులు గెలుచుకుంది.. ఇంకా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్ ఆహ్వానాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా రిలీజ్ తేదీ ఫిక్సైంది. జనవరి 24న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శాంతి సందేశం, అహింసా మార్గం, పచ్చని చెట్టు యొక్క గొప్పతనాన్ని, మహిళా సాధికారత, పర్యావరణం సమతుల్యత వంటి అంశాల్ని కథలో హైలైట్ చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి మంచి చిత్రాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలన్నారు. వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తమ ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరారు. ఈ చిత్రంలో ఆనంద్ చక్రపాణి, రఘు రామ్, భాను ప్రకాష్, నేహాల్ ఆనంద్ కుంకుమ, రాగ్ మయూర్ కీలక పాత్రలు పోషించారు. సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీమేకర్స్– గోపీ టాకీస్ సంయుక్తంగా నిర్మించాయి.


గాంధీ తాత చెట్టు
WRITTEN & DIRECTED BY PADMAVATHI MALLADI
IN CINEMAS
JAN 24TH
2025
NAVEEN YERNENI, Y RAVI SHANKAR
SESHA SINDHU RAO
WWW.CINEMASTOCKEXCHANGE.COM
CAST SUKRITI VENI BANDREDDI | ANANDA CHAKRAPANI | RAG MAYUR
BHANU PRAKASH | NEHAL ANAND KUMKUMA | RAGHURAM

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613